# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 22 మే 2025

## అధిక వడ్డీ వ్యాపారులపై
# చర్యలు తీసుకోండి

### అప్పు తీర్చినా కూడా వేధింపులు... డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు

**మదనపల్లె క్రైమ్, మే 2 ప్రభాతవార్త.**

అధిక వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు మదనపల్లి డి యస్ పి కి విన్నవించారు. మదనపల్లె పట్టణానికి అయిన సుజాత, పద్మప్రియ రెడ్డి, గౌరీ, నలిని, లావణ్య, నాగవేణి, నాగ రత్న, సునీల్ లు అధిక వడ్డీకి అప్పు చేసి తిరిగి చెల్లించినా కూడా మా పైనే దుర్భాషలాడుతూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ మా పరువుకి భంగం కలిగిస్తున్నారని మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీ వ్యాపారస్తులైన ఏకాంబర రెడ్డి, నాగిరెడ్డి, అనురాధ, కుసుమ, భారతి, సుగుణ, సునీత, సరస్వతి, మల్లికార్జున, ఖాదరవల్లి ల వద్ద నుంచి 100కు 35 రూపాయల వడ్డీతో అప్పు చేసి, తిరిగి చెల్లించిన, మేము రాసిచ్చిన బాండ్లు, చెక్కులు మాకు తిరిగి ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని తెలిపారు . సోషల్ మీడియాలో మా ఫోటోలను జత చేసి ఇష్టారాజ్యంగా దుర్భాషలాడి ఫేస్బుక్లో, యు ట్యూబ్ లలో షేర్ చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమన్న వేధిస్తున్న వడ్డీ వ్యా పారులపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు.

## వైయస్ షర్మిల దీక్షకు ఇర్ఫాన్ బాషా మద్దతు



**ప్రొద్దుటూరు, మే 21, ప్రభాతవార్త**

వైజాగ్ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులకు అండగా ఏపీసిసి ఛీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి వైజాగ్‌లో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇం చార్జ్ ఇర్ఫాన్ బాషా మద్దతు తెలిపారు. బుధవారం ఆయన వైజాగ్ చేరుకుని వైయస్ షర్మిల చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన షర్మిల రెడ్డికి ప్రజలు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. స్టీల్ ప్లాంట్ ని కేంద్రం నిర్వీర్యం చేస్తుంటే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుం దని దుయ్యబట్టారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కి ఇది న్యాయమా అని ప్రశ్నించారు. మో డీకి వారు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకో వడం లేదన్నారు. విశాఖ ఉక్కు విషయంలో వారు లాలూచీ పడ్డారని విమర్శించారు. స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. తొలగించిన కార్మి కులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, లేదంటే ప్రాణత్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.

# పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి

### MLA మాధవిరెడ్డి.. పొలిటిబ్యూరో మెంబెర్ శ్రీనివాసరెడ్డి







**కడప మే 21, ప్రభాతవార్త**

నగరంలోని రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రె డ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. అలాగే ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, పార్టీ అబ్జర్వర్ కుసుమ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్, దుర్గ ప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు. బూత్ ఇంచార్జులు, కార్యదర్శులు, యువనేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన ఈ సమావేశం లో కడప అభివృద్ధిపై మరియు రాబోయే మహానాడు ఏర్పాట్లపై చర్చించబడింది. పార్టీ బలోపేతానికి ప్రతి కార్య కర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కడపలో బుగ్గవంక పునరుద్ధరణ, పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను ఈ సందర్భంగా వివరించారు. ఇటీవల "ఆపరేషన్ సింధూర్" సమయంలో వీర మరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని స్మరిస్తూ, ఘన నివాళులు అర్పించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో జరుగనున్న మహానాడు కోసం నియోజకవర్గం నుంచి బలమైన ప్రాతినిధ్యం ఉండాలని నేతలు సూచించారు.

## రైతుల మీద భారం లేకుండా రెన్యువల్ చేయండి

### బ్యాంక్ అధికారులతో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల, మే21, ప్రభాత వార్త:**

రైతుల పై భారం పడకుండా క్రాప్ లోన్లు రెన్యువల్ చేయాలని కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి బ్యాంక్ అధికారులను కోరారు. బుధవారం పట్టణ లోని ఎస్బిఐ బ్యాంకుకు వెళ్లి బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. రైతులు ప్రతి ఏడాది క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోవడంలో భాగంగా, గత ఏడాది రైతుల క్రాప్ లోన్ రెన్యువల్స్ సమ యంలో రైతులతో డబ్బులు కట్టించుకొని రైతులకు రెన్యువల్ చేయకుండా బ్యాంకు అధికా రులు తప్పు చేయడం జరిగింది అన్నారు. ఇప్పుడు రైతులపై అధిక వడ్డీ భారం బ్యాంక్ అధికారులు మోపడంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పులివెందుల బ్రాంచ్ వెళ్ళి మేనేజర్ తోను, అక్కడ నుంచి కడప రీజినల్ మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడి రైతుల మీద ఒక రూపాయి కూడా భారం పడకుండా లోన్ లు రెన్యువల్ చేయాలని కోరారు. అలాగే రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, ఆర్బిఐ మార్గదర్శకాలు ప్రకారం రుణాలు పెంచాలని సూచించారు.

## డీలర్లు చంద్రబాబునాయుడుకు పాలాభిషేకం

**రాజంపేట అర్బన్, మే21, ప్రభాత వార్త:**

గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటింటికి రేషన్ బియ్యం పథకాన్ని రద్దుచేసి జూన్ 1 నుం డి చౌక దుకాణం డీలర్ల ద్వారానే నిత్యవసర రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా ప్రభు త్వం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద అన్నమయ్య జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసింది. డీలర్ల సంక్షేమ జిల్లా అధ్యక్షులు చుండు సుధీర్ జిల్లా ,ప్రధాన కార్యదర్శి మోలాలీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చౌక దుకాణాల డీలర్ల సమస్య లను, ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జూన్ 1 నుండి 15 వ తేదీ వరకు 15 రోజులు పాటు చౌక దుకాణాల ద్వారానే రేషన్ కార్డ్ దారులకు బియ్యం పంపిణీ చేయాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం హర్షిం చదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న రేషన్ డీలర్లు అందరి తరపున కూటమి ప్రభుత్వా నికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామన్నారు. క్యాబినెట్ మంత్రివర్గ నిర్ణయం రాష్ట్రంలోని చౌక దుకాణం డీలర్ల చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థకు సంబంధం లేని వాళ్ళని తెచ్చిపెట్టి నానా అగచాట్లు పెట్టిందనన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో డీలర్లు అనేవాళ్లు ఉన్నారా అనే సంగతి కార్డుదారులు మరిచిపోయేలా చేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం చౌక దుకాణం డీలర్ల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా అడుగులు వేస్తూ చౌక దుకాణాలలోనే రేషన్ బియ్యం పంపిణీ జరగాలని నిర్ణయం తీసుకో వడం చరిత్ర అన్నారు. కరోనా సమయంలో డీలర్ కుటుంబాలను పణంగా పెట్టి సేవలం దించిన ఘనత ఈ రాష్ట్రంలో ఒక డీలర్ కే దక్కడం మాకు అదృష్టం అన్నారు. అలాగే కరోనాలో మా తోటి డీలర్లని కొంతమందిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ రాబోవు రోజుల్లో ఎటువంటి సమస్యలు లేకుండా నెలలో 15 రోజులు పాటు కార్డుదారులందరికి బియ్యాన్ని పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో చౌక దుకాణం డీలర్లు అంజద్, అఫ్జల్, బషీర్, ఇలియాస్, కోటేశ్వరయ్య, సుబ్బరాయుడు, బుజ్జిబాబు, రెడ్డప్ప, నాగరాజా, భాస్కర, జిల్లాలోని రేషన్ డీలర్లు, మండల ప్రెసిడెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



నాయని వారి పల్లెలో పర్యటిస్తున్న జగన్మోహన్ రాజు



మదన మోహనపురంలో సిమెంట్ రోడ్లకు భూమి పూజలో జగన్మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, మే21 ప్రభాతవార్త**

గ్రామాలలో మోలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం నిధులు కేటాయిస్తు న్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్రాజు అన్నారు. వీరబల్లి మండలం నాయనివారి పల్లెలో రెండు బోర్లకు ఆయన భూమి పూజ చేసి ప్రారంభించారు. నందలూరు మండలం మదన మోహనపురం లో సిమెంట్ రోడ్లకు ఆయన పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలి యజేశారు. నాయనవారిపల్లె లో గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా నీటి ఎద్దడి ఉండడంతో గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడం తో వెంటనే స్పందించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వం తరపున శాంక్షన్ చేయగా నేడు త్రాగినీటి బోరును ప్రారంభించడం జరిగిందన్నారు. వీరబల్లి మండలం ప్రతి గ్రామం నందు ఎక్కడ నీటి ఎద్దడి ఉన్న కూటమి ప్రభుత్వంలో త్రాగునీరు, సిమెంట్ రోడ్లు, ఇండ్లు, లాంటి మోలిక వసతులలాంటి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో మాతమ్మ జాతరలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అటు మదనమోహనపురం, ఇటు నాయనవారిపల్లెలో జగన్మోహన్ రాజుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర మండల కమిటీ అధ్యక్షుడు బాను మూర్తి రాజు , నందలూరు టిడిపి నేతలు ఎద్దుల విజయసాగర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తాం

**బద్వేలు, మే 21 ,ప్రభాతవార్త**

టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా కడప గడపలో మహానాడు చేపడుతున్న సందర్భంగా బద్వేల్ లో మినీ మహానాడు ఏర్పాటుచేసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి కార్యకర్త నాయకుడు కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డిలు అన్నారు. బుధవారం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ మినీ మహానాడు పరిశీలకుడు మిద్దెల నాగేంద్ర ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడేందుకు జరగబోయే మహానాడు లో పలు తీర్మానాలపై చర్చించారు. ఇందులో భాగంగా కాశినాయన మండలం నందు రైతులకు అందుబాటులో ఒక కోల్డ్ స్టోరేజ్ ని నిర్మించి అక్కడ హార్టికల్చర్ పంటలకు ఉపయోగపడే విధంగా చూడాలనీ,. శ్రీ అవధూత కాశినాయన గుడి నిర్మాణం చేపట్టాలనీ. అట్లూరు కు భాకరాపేట నుంచి బద్వేల్ రోడ్డు లోని ఫారెస్ట్ నందు గేటు ఎత్తివేయడం మరియు భాకరాపేట నుంచి తాటిచెర్ల మోటు వరకు నేషనల్ హైవేగా రోడ్డును పునరుద్ధించడం, తెలుగు గంగ బ్రహ్మం సాగర్ నుండి బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించుట .పెద్ద మరియు పిల్ల కాలువల పూర్తి చేసి అన్ని చెరువులకు ఆయకట్టుకు నీరందించుట. ,బద్వేల్ నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక కంపెనీని తెచ్చి నిరుద్యోగాన్ని ఉద్యోగాలలో కల్పించే విధంగా కంపెనీని నెలకొల్పాలనీ, పోరుమామిళ్ల పంచాయతీని మున్సిపాలిటీగా చేయుట, కలసపాడు మండలానికి వెలిగొండ నుండి నీరు ఇవ్వాలనీ తదితర తీర్మానాలు చేశారు. ముఖ్యంగా సోమశిల వెనుక జలాల నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాలకు నీటిని సరఫరా చేసి నీటి సమస్య లేకుండా చేయడమే ప్రథమ కర్తవ్యం అన్నారు. నియోజకవర్గంలోని 36 చెరువులను బ్రహ్మం సాగర్ నీటి ద్వారా నింపడమే కాకుండా చెరువుల అనుసంధానానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. సాగు, తాగు నీటి సమస్యతో పాటు రోడ్డు సౌకర్యం ప్రతి పేదవాడికి భూమిని పంపిణీ చేయడం ఆక్రమణకు గురైన భూముల విచారణ చేపట్టేందుకు రంగం సిద్ధం చేయడం తో పాటు గతంలో జరిగిన గత వైసిపి హయాంలో జరిగిన అవినీతి ప్రజల ముందుకు తీసుకెళ్లడం ఇలా పలు అంశాలపై కార్యకర్తలతో చర్చించారు. వీటిని అందరి సమక్షంలో తీర్మానం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు ఈ మహానాడు కార్యక్రమం కార్యకర్తలకు నాయకులకు పండగల అంటదని దీనిని జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త ముందుకు రావాలన్నారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనని వారి బాటలోనే నడిచి నియోజకవర్గ అభివృద్ధిని ముందంజలో ఉంచేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు అనంతరం డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు డిసిసి బ్యాంక్ ఛైర్మన్ గా పదవి ఇచ్చారని ఆయన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రైతులకు న్యాయం చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు అలాగే సొసైటీ లో జరిగిన అవినీతిని బట్టబయలు చేసి దోస్తులను శిక్షించేందుకు కృషి చేస్తామన్నారు ఈ మహానాడు కార్యక్రమంలో కూటమి నాయకులు రోశన్న ,పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి, ఎల్ ఎస్ పి డ్యాం ఛైర్మన్ వెంకట రమణారెడ్డి, టీవీఎస్ రవికుమార్ రెడ్డి, భైరవ ప్రసాద్, రాగిమాను ప్రతాప్ కుమార్, బిగ్ బాస్ మల్లికార్జున రెడ్డి, సీతా వెంకటసుబ్బయ్య, యనమల జయరాములు , ఆర్యవైశ్య వెళ్ళిపోయారు ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## 26వ తేదీ నుండి ఏపీఆర్జేసీ కౌన్సిలింగ్

**పీలేరు మే 21 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థచే నడుపబడుతున్న ఏపీ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు 26వ తేదీ నుండి రాయ లసీమ బాలు రకు అన్నమయ్య జిల్లా గ్యారంపల్లి జూనియర్ కళాశాలలో అదే విధంగా రాయలసీమ బాలికలకు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సమీపాన బన వాసి గురుకుల జూనియర్ కళాశాలల్లో కౌన్సిలింగ్ 26వ తేదీ నుంచి ప్రారంభించ బడునని రాయలసీమ రీజియన్ కన్వీనర్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు ఒక ప్రక టనలో కోరారు. 26వ తేదీన MPC గ్రూపునకు, 27వ తేదీన BPC గ్రూపు నకు, 28వ తేదీన MEC CEC గ్రూపులకు కౌన్సిలింగ్ నిర్వహించబడును. కౌన్సిలింగ్ కొరకు 1:5 నిష్పత్తిలో విద్యార్థులను ఎంపిక చేసి aprs.apcfss.in website నందు ఉంచబడినవి. కౌన్సిలింగ్ కు అర్హత పొందిన వి ద్యార్థులు మాత్రమే వెబ్సైట్లో కాల్ లెటర్ డౌన్లోడ్ చేసుకుని కౌన్సిలింగ్ కు హా జరు కావాలి. కౌన్సిలింగ్ కు హాజరైన విద్యార్థులు వారికి నచ్చిన కళాశాలను (గ్యారంపల్లి లేదా కొడిగెనహళ్లి లేదా కర్నూలు లేదా నాగార్జునసాగర్) కౌన్సిలింగ్ కేంద్రంలోనే ఎంచుకోవాలి. వృత్తివిద్యా కోర్సులకు మాత్రం కృష్ణాజిల్లాలోని ని మ్మకూరు కళాశాలను ఎంపిక చేసుకోవచ్చును. నాగార్జునసాగర్ డిగ్రీ కళాశాల ప్రవే శాల కౌన్సిలింగ్ కు అర్హత సాధించిన విద్యార్థులు కాల్ లెటర్ వెబ్సైట్ నందు డౌన్లోడ్ చేసుకొని గుంటూరులోని పాత బస్టాండ్ సమీపంలో పరీక్ష భవన్ నందు కౌన్సిలింగ్ 30వ తేదీన హాజరు కావలయును. ఏపీ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి మరియు 6, 7, 8 తరగతులలో మిగులు సీట్ల ప్రవేశాలకు ఎంపికైన అభ్యర్థుల ప్రొవిజనల్ సెలక్షన్ ఆర్డర్లు aprs.apcfss.in వెబ్సైట్‌లో ఉంచబడినవి. సీటు సాధించిన విద్యార్థులు వెబ్సైట్ నందు సెలక్షన్ ఆర్డరు డౌన్లోడ్ చేసుకొని ఈ నెల 21వ తేదీ నుండి 30 వ తేదీ లోపల వారికి కేటాయించబడిన పాఠశాలల్లో చేరవచ్చునుని గ్యారంపల్లి ప్రిన్సిపాల్ చెన్నకేశవులు తెలిపారు.

## ఈనెల 21 నుండి జూన్ 21 వరకు
# యోగ పై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి

**రాయచోటి, మే 21 ప్రభాతవార్త**

ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ పై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నెలరోజులపాటు యోగాపై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మరియు సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ .... 11వ యోగా దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరవ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు విజన్ 2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో యోగ రోడ్డు లను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాల నిర్వహణను చూడాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఓ ని, డీఆర్డీఏ పీడిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతపై ఎంపీడీవో స్పెషల్ డ్రైవ్



**కలికిరి, మే 21, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఇన్ఛార్జి ఎంపీడీవో మహమ్మద్ రియాజుద్దీన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున మర్రికుంటపల్లె పంచాయతీలో అంబాసిడర్లు ప్రజల నుంచి సేకరిస్తున్న పొడి, తడి చెత్త కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిశీలించారు. తడి, పొడి చెత్తపై ఎంపీడీవో మహమ్మద్ రియాజుద్దీన్ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కలికిరి మేజర్ పంచాయతీలో ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ పర్యటించి పంచాయతీ సిబ్బందికి పొడి, తడి చెత్త సేకరణపై అవగాహన కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శి నవాజ్బాషా, కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక్, అంబాసిడర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో మంచినీటి సమస్య పరిష్కారం



**కలికిరి, మే 21, ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్కుమార్రెడ్డి ఆదేశాలతో మండలంలోని అద్దెవారిపల్లె పంచాయతీ తెదేపా సీనియర్ నాయకులు సుబ్బయ్య, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ అధ్యక్షులు మున్వర్ అలీ ఆధ్వర్యంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. మహల్ పాఠశాల ఆవరణలో గత కొద్ది రోజులుగా మంచినీటి సమస్య ఉంది. సమస్యను తెదేపా నాయకులు సుబ్బయ్య, మున్వర్ అలీ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే బోరు వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో బుధవారం పాఠశాల ఆవరణలో కొత్త బోరు వేసి సమస్యను పరిష్కరించారు.

## యోగాసనాలపై అధికారులకు అవగాహన



**కలికిరి, మే 21, ప్రభాతవార్త:**

కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల ఇన్ఛార్జి ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ జరగబోయే యోగా డే సందర్భంగా ముందే మండల స్థాయి అధికారులకు యోగాసనాలపై అవగాహన కల్పించాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. దీంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే పీఈటీ గీత ఆధ్వర్యంలో ఎంపీడీవో యోగాసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగాసనాలపై పీఈటీ గీత మండల స్థాయి అధికారులకు యోగాసనాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్, ట్రాన్స్కో ఏఈ ముజీబర్ రెహమాన్, వెలుగు ఏపీఎం దేవసేన, ఉపాధి హామీ పథకం ఏపీవో మంజుల, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, సంఘ మిత్రలు, వెలుగు సీసీలు శంకర్, ఆంజనేయులు, వెంకటరమణ, బాబాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో
## పారిశుధ్యం మెరుగునకు చర్యలు

**వేంపల్లె : మే 21 (ప్రభాత వార్త)):**

వేంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చొరవతో పారిశుధ్ధం మెరుగునకు చర్యలు తీసుకున్నారు. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో పారిశుధ్యం పనులను చేపట్టారు. గత నెల రోజులుగా కాలువలో చెత్తాచెదారులు పేరుకుపోయి మురుగునీరు అంతా రోడ్డుపైకి వస్తోంది. దీంతో వార్డు మెంబర్ బాబయ్య సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సర్పంచ్ స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు. దీంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పారిశుద్ధం, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య వచ్చిందని సర్పంచ్ తెలిపారు. త్వరలో త్రాగునీటి సమస్య లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.



## యోగతో సంపూర్ణ ఆరోగ్యం



**పీలేరు మే 21 ప్రభాతవార్త :**

యోగతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తహశీల్దార్ భీమేశ్వర్రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంలో జూన్ 21వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. అధికారులు యోగ, ధ్యానం క్రమ తప్పకుండా చేయడం ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చునని తెలిపారు. యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, ఎంఈవోలు లోకేశ్వర్రెడ్డి. పద్మావతి. షీ దివ్య యోగ నిర్వాహకురాలు పి.వి.ఎస్. లక్ష్మీ. మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయతీ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో
## సమస్యలను పరిశీలించిన అధికారులు



**పీలేరు , మే 21 ప్రభాతవార్త:**

రెండు రోజులుగా కురిసిన వర్షాలతో జలమయంగా మారిన ఆర్టీసీ బస్టాండ్ను తహసిల్దార్ భీమేశ్వరరావు, పంచాయితీ అధికారులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ భీమేశ్వర్రావు ఆర్టీసీ డీఎం నిర్మల బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ లో నిస్టాల్స్ మరియు హోటల్, మరుగుదొడ్లు, కాలువలు. బస్టాండ్లోని సౌకర్యాలు, సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పరిశీలన నివేదిక ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ వెంట పంచాయతీ సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వర్ధంతి

**మైదుకూరు, మే 21, ప్రభాతవార్త:**

మైదుకూరు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో సుప్రసిద్ధ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ విమర్శకులు, బోధకులు కేతు విశ్వనాథ రెడ్డి రెండవ వర్ధంతిని గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని రచయిత చెప్పారు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, చరిత్రకారులు, విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు

## సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మొహిద్దీన్**



**పులివెందుల, మే21, ప్రభాత వార్త:**

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉపవైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొద్దీన్ అన్నారు. బుధవారం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు నిల్వలు ఉండే అవకాశం ఉంది దానివల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ జాగ్రత్తగా ఉండి ఫీవర్ సర్వేలు, లార్వా సర్వేలు నిర్వహించి ఎక్కడైనా జ్వరాలు వచ్చినట్లయితే తమకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ కు వైద్య సిబ్బంది తెలపాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి జ్వరం వచ్చిన వారిని దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు తీసుకువచ్చి రక్తపరీక్షలు చేయించి వ్యాది నిర్ధారణ అయిన తర్వాత చికిత్స చేయాలన్నారు.

## హనుమాన్ జయంతికి
## ఏర్పాట్లు పూర్తి

**పులివెందుల, మే21, ప్రభాత వార్త:**

పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి, ఆంజనేయ స్వామి, కోతి సమాధి ఆంజనేయస్వామి ఆలయం, నూతన ఆర్టిసి బస్టాండ్ దగ్గర ఉన్న ఆంజనేయస్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేశారు అలాగే అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో దాదాపు పది వేల మంది పైగా పాల్గొంటారని ఆలయ కమిటీ అంచనా దానికి తగ్గట్టుగా ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమం అనంతరం పట్టణంలో భారీ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## నేడు కామనూరు గోశాలలో
# శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

**ప్రొద్దుటూరు అర్బన్, మే 21, ప్రభాతవార్త :**

స్థానిక కామనూరు లోని శ్రీ ప్రసన్న వేణు గోపాల మాధవ గోసంరక్షణ శాల మరియు ధ్యాన మందిరం నందు గురువారం హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 గంటల నుండి పంచామృతాభిషేకం, పూజ కార్యక్రమం, 8.30 గంటలకు 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం, అనంతరం పరమహంస పరివ్రాజకులు శ్రీ ఆచార్య అభినవ శంకరానంద స్వామీజి వారిచే వేదాంతిక ధ్యానం, ప్రవచన కార్యక్రమం, అనంతరం తీర్థ ప్రసాదాలు, అల్పాహారం ఏర్పాటు చేశామని వివరించారు. అనంతరం గోమాతలకు ఆహారము పెట్టే కార్యక్రమం వుందని తెలిపారు. కావున ఆత్మీయ హిందూ బంధువులందరూ కుటుంబాలతో అభిషేకము మరియు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. కాగా వాహన వసతి లేని వారికి ఉదయం 7గంటలకు స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమము నుండి బస్సు సౌకర్యం కలదని తెలియజేశారు.

## సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సస్పెండ్

**విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**రాయచోటి, మే 21 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం కోళ్ల బైలు1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, లంచం తీసుకొని మోసం చేసినందుకుగాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ను సస్పెండ్ చేశారు. మదనపల్లి మండలం కోళ్ల బైలు1 గ్రామపంచాయతీ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా (గతంలో వాల్మీకిపురం మండలం కుర్పర్తి సచివాలయంలో పనిచేసిన) పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు, వాల్మీకిపురం మండలం కుర్పర్తి గ్రామానికి చెందిన రెడ్డప్ప మరియు హరీష్ లకు ప్రధానమంత్రి యోజన పథకం కింద 06 లక్షల రుణం మంజూరు చేయిస్తానని, 30 వేల రూపాయలను వారిద్దరి దగ్గర నుండి తీసుకొని, 49 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా వారి దగ్గర నుండి తీసుకొని ఫేక్ ఐడి కార్డులను మరియు నకిలీ రుణ మంజూరు లేఖలను చూపించి వారిని మోసం చేసినట్లుగా ఏప్రిల్ 28న జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెడ్డప్ప మరియు హరీష్ లు జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెంటనే స్పందించి వారు పెట్టుకున్న అర్జీ పై పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని మదనపల్లి ఎంపీడీవోను ఆదేశించారు. రెడ్డప్ప మరియు హరీష్ లు అర్జీలో పేర్కొన్న విధంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ మోసం చేసినట్లుగా నిర్ధారణ చేస్తూ మదనపల్లి ఎంపీడీవో ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. మదనపల్లె మండల ఎంపీడీవోను తగిన చర్యలు తీసుకొని నివేదికను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సదరు ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్ లో సస్పెన్షన్ ను నమోదు చేయాలని మదనపల్లి మండల సహాయ సాంఘిక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ముందస్తు అనుమతి లేనిదే డి.ద్వారకనాథ్ నాయుడు, గ్రామాన్ని విడిచి వెళ్లరాదని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర కార్యక్రమం



**చిట్వేలి, మే 21, ప్రభాతవార్త:**

ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన యోగేంద్ర 2025 కార్యక్రమాన్ని బుధవారం చిట్వేలి లో ఎమ్మార్వో మురళీకృష్ణ, ఎంపీడీవో మోహన్ లు ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాల సూచన మేరకు మే 21 నుండి నెలరోజుల పాటు అధికారులు ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. నిరంతరం యోగా సాధనతో ఒత్తిడిని, శ్వాస సమస్యలు అధికమించవచ్చున్నారు. యోగా ట్రైనర్ పసుపుల రాజశేఖర్, విశ్రాంత ఉపాధ్యాయుడు అంజన్న యోగ ఆసనాలను చేసి చూపించి వాటి ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ,సచివాలయ,ఆరోగ్య అన్ని శాఖల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఆరోగ్యం మరియు
## భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యం.

**రాయచోటి, మే 21ప్రభాత వార్త**

శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. జూన్ 21, 2025న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని... బుధవారం ఉదయం రాయచోటి లోని మునిసిపల్ పార్కులో నిర్వహించబడిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21, 2025న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించబడుతోందని ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లాలో నేటి నుండి జూన్ 21 వరకు జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా నిర్వహించబడే కార్యక్రమాలలో అన్ని వయసులకు చెందిన పౌరులందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

యోగా ద్వారా ప్రజలకు అందబడే వివిధ శారీరక మరియు మానసిక ఉపయోగాలను మరియు వారికి కలిగే మానసిక పరిపక్వత లపై ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. ప్రతి ఇంటిలో కనీసం మూడు తరాలకు చెందిన వారికి శిక్షణ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

జూన్ 21న విశాఖపట్నంలో జరగబోయే యోగా డే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొనబోతున్నారని, ఆ కార్యక్రమానికి ప్రత్యక్షంగా ఐదు లక్షల మంది మరియు రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడే మినీ మహానాడు..

**సుండుపల్లి, మే 21, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాజంపేటలో మినీ మహానాడు కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభించనున్న రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు. రాజంపేట లోని ఎ బి చంద్రారెడ్డి కళ్యాణమండపం నందు ఈ రోజు 22 గురువారం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని, ఈ సమావేశంలో రాజంపేట అభివృద్ధి, పలు విషయాలపై చర్చించి తీర్మానించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## సిద్ధవటం తాసిల్దార్గా తిరుమల బాబు

**సిద్ధవటం మే 21 ప్రభాత వార్త:**



సిద్ధవటం మండల నూతన తాసిల్దార్ తిరుమల బాబును నియమించినారు ఆయ నకడప ఆర్డీవో ఆఫీస్ నందు పనిచేయుచున్నాడు ఇక్కడ డీటీ పనిచేస్తున్న మాధవి లతను ఇంచార్జ్ తాసిల్దారుగా కొనసాగుతున్నారు ఈరోజు జరిగిన ట్రాన్స్ఫర్లలో తిరుమల బాబు సిద్ధవటంకు నియమించినారు ఆయన శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నారు

# యోగాతో ఆరోగ్య యోగం...!!

యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి..

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి..

కడపలో ఉత్సాహవంతంగా ప్రారంభమైన 11వ ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల కర్టెన్ రైసర్ కార్యక్రమం



**కడప, మే 21: ప్రభాతవార్త :**

యోగా తోనే.. సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. బుధవారం కడప ఇండోర్ స్టేడియం నందు కర్టెన్ రైసర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్.లు హాజరయ్యారు..... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా మంత్" నేటి నుంచి మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ 2025" లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో.. యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్ ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఆ యాప్ లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చన్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ యాప్ ని ఉపయోగించాలన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. .... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలన్నారు..... జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. నేటి ఉరుకులు, పరుగుల జీవనంలో.. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. జిల్లా ఎస్పీ, జేసీ, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








## RAJAMPET MUNICIPALITY

**e-Procurement tender notice**

| Sl. No | e-Procurement Notice No | Number of Works | Estimate Contract Value (In Lakhs) |
|---|---|---|---|
| 1 | 05/GF/DEE/AE/2025-26 to 09/GF/DEE/AE/2025-26 | 5 | 23.07 |
| | Bid Document Download Start Date | 22.05.2025, 10:00 AM | |
| | Bid Document Download End Date | 05.06.2025, 03:00 PM | |
| | Last Date of Receipt of Tender | 05.06.2025, 03:30 PM | |
| | 10/GF/DEE/AE/2025-26 to 15/GF/DEE/AE/2025-26 | 6 | 6.17 |
| | Bid Document Download Start Date | 22.05.2025, 10:00 AM | |
| | Bid Document Download End Date | 26.05.2025, 03:00 PM | |
| | Last Date of Receipt of Tender | 26.05.2025, 03:30 PM | |

Commissioner
Rajampet Municipality

# ఖరీఫ్ ఉత్పత్తిని పెంచి సాగు ఖర్చు తగ్గించడమే

మైదుకూరు, మే 21, ప్రభాతవార్త :
ఖరీఫ్ పంట ఉత్పత్తిని పెంచి సాగు ఖర్చు తగ్గించడమే కృషి సంకల్ప యాత్ర లక్ష్యం అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడినట్లు మైదుకూరు మండలంలోని వనిపెంట కెవికె అధిపతి బాలకృష్ణ తెలిపారు. మంగళవారం కరకంబాడి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం నందు ఢిల్లీలో ప్రారంభమైన దేశవ్యాప్త వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతుల ఐసి ఏ ఆర్ సంస్థల డైరెక్టర్లు వార్షిక సదస్సు కార్యక్రమంను వర్చువల్‌గా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తిలకించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో మనం సాధించిన విజయాలు గర్వకారణమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) విజయాలు దేశానికే గర్వకారణమన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉపాధ్యాయులు, అధికారులు రైతు అభివృద్ధి కొరకే పని చేస్తున్నారని, అటువంటి రైతు విచక్షణా రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడకుండా భూసారాన్ని కాపాడాలని ఆయన అన్నారు. ఈనెల 29 నుండి జూన్ 12 వరకు జరపబోయే వికసిత్ కృషి సంకల్ప యాత్రలో రైతుకు జీవనోపాధి భరోసా కల్పించటం, లాభసాటి వ్యవసాయం పై అవగాహన కల్పించటం ద్వారా పంట ఉత్పత్తి పెంచి భారత దేశాన్ని ప్రపంచానికి ఆహారం అందించే విధంగా తయారు చేయటమే లక్ష్యం అన్నారు. దేశంలోని అనీ వ్యవసాయ విశ్వ విద్యాలయాల ఉపకులపతులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు,



కేంద్ర రాష్ట్ర వ్యవసాయ అనుబంద శాఖల అధికారులు అందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. రైతులు కూడా వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను, వ్యవసాయ శాస్త్రవేత్తల అధికారుల సూచనలను అందిపుచ్చుకొని వ్యాపార సరలిలో వ్యవసాయం చేయటం ద్వారా మన భవిష్యత్ తరాలకు వ్యవసాయంపై మక్కువ కలగచేసినవారము అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎంఎల్ జాట్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే

రామపురం మే 22 ప్రభాతవార్త



మండలంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల( దివ్యాంగులు) గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామ కృష్ణుడు పేర్కొన్నారు. మండలంలోని 0 నుండి 18 సంవత్సరాల వయసుగల ప్రత్యేక అవసరాల గల పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలను అన్ని సదుపాయాలను తెలియపరిచి అవగాహన కల్పించామన్నారు ప్రత్యేక అవసరాలు పిల్లల కోసం మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు భవిత కేంద్రంలో ప్రతి బుధవారం ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలన్నారు ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రానికి పంపించాలని ఆయన పిల్లలు తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టిలు జమలులఖాన్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభయాత్రని జయప్రదం చేయండి

మదనపల్లె క్రైమ్, మే 21 ప్రభాతవార్త.




మదనపల్లెలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న హనుమాన్ శోభ యాత్ర బైక్ ర్యాలీని వియవంతం చెయ్యాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు స్థానిక బెంగళూరు రోడ్డులోని ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న వి హెచ్ పి, బజరంగ్ దళ్, ఆరెస్సెస్ సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన శోభయాత్ర ర్యాలీలో అనుకోని సంఘటనలతో అర్థంతరంగా ఆగిపోయిందని గుర్తు చేశారు. నూతనంగా తయారు చేయించిన హనుమాన్ విగ్రహ ర్యాలీ నిలచిపోవడం మదనపల్లె ప్రజలకు మంచిది కాదని ఎమ్మెల్యే షాజహాన్ బాషా, డీఎస్పీ మహేంద్రలను కలసి తదుపరి ర్యాలీకి అనుమతిని తీసుకోవడం జరిగిందన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా గతంలో నిలచి పోయిన ర్యాలీని అంతకు మించి దిగ్విజయంగా నిర్వహించనున్నామన్నారు. ఈ ర్యాలీ గతంలో జరిపిన దారుల్లోనే జరుగుతుందని దీనికి అందరూ తమ కుటుంబ సభ్యులతో సహా పాల్గొని ర్యాలీ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి బాలాజి, మినర్వా కాఫీ మధు, రెడ్డి శ్రీనివాసులు, మురళిస్వామి, జర్మన్ రాజు, ఆంబూరు హేమంత్, అమర, గౌని శంకర, ధీరజ్ పాల్గొన్నారు.

## అందరి ఆరోగ్యం యోగాంధ్ర లక్ష్యం

సుండుపల్లి, మే 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం నందు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా 21 ఉదయం 7 గంటలకి, 21.06.2025 వ తేదీన విశాఖపట్నం నందు నిర్వహించబోయే యోగ ఆంధ్ర అనే కార్యక్రమం సంబంధించి అందరి ఆరోగ్యం యోగాంధ్రా లక్ష్యం అనే కార్యక్రమం సంబంధించి ఒకరోజు యోగా క్లాసు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు మండల తాసిల్దార్ దైవాదినం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి 2 రవీంద్ర నాయక్, విస్తరణ అధికారి (పిఆర్అండ్‌డి) మరియు మాస్టర్ ట్రైనర్ రాధా రాణి, రవీంద్ర పిడి సుండుపల్లె మరియు ఇతర శాఖల అధికారులు మరియు మెడికల్ డిపార్ట్మెంట్ వారు హాజరు కావడం జరిగినది.

## తంబళ్లపల్లెను టిడిపి కంచుకోటగా తీర్చిదిద్దండి

దాసరిపల్లి జయచంద్రారెడ్డి.

తంబళ్లపల్లె మే 22 ప్రభాతవార్త ః
మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా మండలాన్ని కంచుకోటగా తీర్చిదిద్దాలని టిడిపి కుటుంబ సభ్యులకు సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె ప్రజల ఆరాధ్య దైవం కోటకొండ గంగమ్మ ఉత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మండలంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ జయచంద్రారెడ్డిని పూలమాలలు, దుశ్యాలవులు, బాణసంచా, ప్రత్యేక వాయిద్య బృందాలు ఊరేగింపుతో ఘన స్వాగతం పలకడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లెలోని ప్రతి టిడిపి కార్యకర్త నా కుటుంబ సభ్యుడేనని నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని భవిష్యత్తులో తంబళ్లపల్లెను టిడిపి కంచుకోటగా మార్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాభిమానంతో అవినీతి వలస నాయకులకు బుద్ధి చెప్పాలని హితబోధ చేశారు. టిడిపి కుటుంబ సభ్యులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రతి గడపలో మన కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను అవగాహన కల్పించి ఎక్కడ సమస్యలు వచ్చినా ఎప్పటికప్పుడు అధికారుల సహకారంతో పరిష్కరించాలని ఇందుకు 24 గంటలు మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకులు భాష కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీనియర్ నాయకుడు శంకర్ రెడ్డి ని పరామర్శించారు. తదుపరి పురుషోత్తం స్వగృహంలో విందులో పాల్గొన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, తరుగు శివారెడ్డి, బీసీ నాయకుడు పురుషోత్తం, క్లస్టర్ ఇన్చార్జీలు బేరి శ్రీనివాసులు, కాలా నారాయణ, బిఎంఆర్, జనసేన ఎద్దుల నరసింహులు, కన్నె మడుగు సోమశేఖర్, ఆదిరెడ్డి, ఆనంద్, శివరాం, వీరాంజనేయులు, గోపి దిన్ని చంద్ర, నరసింహులు, పెద్ద వీరభద్ర, మధు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదిత్య కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం

మదనపల్లి మే 21 ప్రభాతవార్త



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న వీరేష్ బాబుకు అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. డాక్టర్ ఎం. వీరేష్ బాబుకు అన్నామలై విశ్వవిద్యాలయం నుండి స్మార్ట్ హెల్త్‌కేర్ మానిటరింగ్ సిస్టమ్స్‌లో పరిశోధనకు పిహెచ్‌డి లభించింది మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ అయిన శ్రీ ఎం. వీరేష్ బాబుకు చిదంబరంలోని అన్నామలై విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, టెక్నాలజీ ఫ్యాకల్టీ, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం డాక్టోరల్ డిగ్రీ (పిహెచ్‌డి) ప్రదానంచేసింది. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, పరిపాలనా విభాగం డాక్టర్ వీరేష్ బాబుకు కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో, కరస్పాండెంట్ ఆర్. రామమోహన్ రెడ్డి, అధ్యక్షుడు ఎం. నాగమల్ల రెడ్డి, డైరెక్టర్ డాక్టర్. ఎస్. రామలింగ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. కె. సతీష్ బాబులు డాక్టర్ వీరేష్ బాబును అభినందించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

మదనపల్లి మే 21 ప్రభాతవార్త



దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్.రెడ్డీ సాహెబ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు కాంగ్రెస్ శ్రేణులుఅతిపిన్న వయసులోనే భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించి దేశ భవిష్యత్తుకు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు నేటి అభివృద్ధిలో ఎంతో కీలకమైన నిర్ణయాలకు స్వాగతించిన గొప్ప అభివృద్ధి దార్శనికుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. అనంతరం బెంగుళూరు బస్టాండు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కే. బాషా నిమ్మనపల్లి మాజీ మండల అధ్యక్షులు పి ముబారక్ ఖాన్, రామసముద్రం మాజీ మండల అధ్యక్షులు ఖాదర్ బాషా, నిమ్మనపల్లి మండలం బీసీ మాజీ అధ్యక్షులు ఆర్. నాగరాజు, మదనపల్లె పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్, మదనపల్లె పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, ఖాసిం వలి, శరత్ కుమార్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, షాజహాన్ బాషా, రవీంద్ర, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

## గదుల వేలంపాటను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగింటి సుబ్బారెడ్డి

ప్రొద్దుటూరు, మే 21, ప్రభాతవార్త



స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని అద్దె గదుల వేలంపాటను నిష్పక్షపాతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకటసుబ్బారెడ్డి కోరారు. బుధవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం ఈవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమానికి సంబంధించిన రూముల వేలం పాట ఉన్న నేపథ్యంలో ఇటువంటి వేలం పాటలు గతంలో లోపాయకారి ఒప్పందాలతో జరిగి చాలా తక్కువ బాడిగకే రూములను వేలంపాట వేయకుండా, ఈఓకి తెలిసిన వారికి బాడుగకు ఇవ్వడం జరిగింది. గతంలో జరిగిందని గుర్తు చేశారు. ఈ విధంగానే ఇప్పుడు కూడా జరుగుతుందేమోనని దాన్ని పరిశీలించే నిమిత్తం తాను ఆశ్రమం లోని ఈవో ఆఫీస్ ను సందర్శించానని వివరించారు. కాగా సంబంధిత పరిశీలన అధికారి రాలేదని వేలాన్ని వాయిదా వేసినట్లు ఈవో రామచంద్రచార్యులు తెలిపారని, గతంలో ఆశ్రమంలోని పలు రూములను వేలం జరపకుండానే జరిపినట్టు సృష్టించి అతి తక్కువ బాడుగకు ఈవోకి తెలిసిన వారికి బాడుగకు వచ్చేలా చేయడం జరిగిందని, ఎవరైతే ఆశ్రమ ఆఫీసుకు వ్యతిరేకంగా కోర్టు నందు కేసులు వేసినారో వారికే రూములు అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాగే ఇప్పుడు కూడా చేస్తారా అని ప్రశ్నించగా దానికి ఈవో ఎటువంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఈ వేలాన్ని 10 రోజుల తర్వాత జరుపుతానని ఆశ్రమ ఈవో ఆఫీస్ ముందు నోటీసు అతికించడం జరిగిందని, కావున పారదర్శకంగా వేలం పాటలను చేయాలని ఈవోకి తెలిపామన్నారు. లోపాయ కారి ఒప్పందాలతో, నిబంధనలకు విరుద్ధంగా ఎండోమెంట్ ఆదాయానికి గండి కొట్టరాదని వివరించారు. ఈ వేలం పాటను కూడా ముందు చేసినట్టుగా చేయవద్దని, ఈ సారి కూడా ఇలా జరిగితే న్యాయం కోసం ఎంత వరకు అయిన న్యాయ పోరాటం చేస్తానని హెచ్చరించారు.

## ఆహార, వ్యాయామం, మార్పులతో గుండె జబ్బుల నివారణ

కడప కార్పొరేషన్ మే 21 ప్రభాతవార్త:
దేశంలో ఏటా 15లక్షల మంది వరకూ గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని సివి రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులరెడ్డి వెల్లడించారు. ధూమపానం, మద్యపానం, తక్కువ శారీరక శ్రమ, ఒత్తిడి, ఆందోళన, ఆధునిక జీవన శైలి ప్రమాద కారకాలని కొరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని తెలిపారు. 70 నుంచి 80 శాతం గుండె జబ్బులను రెగ్యులర్ చెక్‌ల ద్వారా ముందుగా గుర్తించవచ్చునని తద్వారా తొందరగా నయం చేసేందుకు వీలు ఉంటుందని చెప్పారు. బుధవారంకడపలో జిల్లా కేంద్ర గ్రంథాలయములో వేసవి విజ్ఞానం శిక్షణా కార్యక్రమంలో గుండె జబ్బులపై అవగాహన పోస్టర్స్ విడుదల చేశారు. అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ లో జిల్లా కేంద్ర గ్రంథాలయ లైబ్రేరియన్ యస్ వి. సుబ్రహ్మణ్యం, రికార్డ్ అసిస్టెంట్ గౌస్, రమణ, సుబ్బమ్మ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.



## టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం

కడప కార్పొరేషన్ మే 21 ప్రభాతవార్త:
టెన్నికాయిట్ అసోసియేషన్ నూతన కమిటిని రాష్ట్ర ప్రధానకార్యదర్శి కేవి సత్యనారాయణ ప్రకటించారు. కడప నగరంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా పి. రామసుబ్బారెడ్డి (వేంపల్లి), ప్రధాన కార్యదర్శిగా జి.వెంకట రమణారెడ్డి (పులివెందుల), కోశాధికారిగా వెనితర్ల రవిశంకర్ రెడ్డి (కడప), ఉపాధ్యక్షులుగా మచ్చ అంకన్న (లక్కిరెడ్డిపల్లె) సహాయ కార్యదర్శిగా బి.మంజుల, (రాయచోటి) నెంబర్‌లుగా వీరబల్లి ఆంజనేయులు (రాయచోటి) సుజాత (వేముల)లను ఏంపిక చేశారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో టెన్నికాయిట్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## 365 ఫారం పాండ్స్ పూర్తి చేయాలి

తంబళ్లపల్లె మే 21 ప్రభాతవార్త ః



మండలంలో మే నెల ఆఖరుకు ఉపాధి హామీ పనులలో నిర్దేశిత లక్ష్యం 365 ఫారం పాండ్స్ పూర్తి చేయాలని ఉపాధి హామీ అధికారులను జిల్లా ద్వామా పీడీ వెంకటరత్నం ఆదేశించారు. బుధవారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లిలో ఇంకుడు గుంతలను పరిశీలించి సంతృప్తి చెంది ఇదే స్ఫూర్తితో మండలంలో సైతం ఇంకుడు గుంతల పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు పండ్ల తోటలు, పశుగ్రాస పెంపకాలపై అవగాహన పెంచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయన వెంట ఏపిఓ అంజనప్ప, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ బాలగంగాధర్, క్షేత్ర సహాయకుడు చంద్రారెడ్డి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌న కలిసిన జనసేన నాయకులు

పెద్దమండెం మే 21 ప్రభాతవార్త



నూతనంగా ఇటీవల బదిలీపై పెద్ద మన్యంపు వచ్చిన ఎం వెంకటేశ్వర్లను బుధవారం జనసేన నాయకులు అష్రాఫ్ ధనుంజయ్ నాగూర్ వలి ప్రెస్ ప్రకాష్ రెడ్డిలో కలిసి శాలువా కప్పి పూలహార వేసి సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద మండెం మండలం చానా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని ఎస్పైని కోరారు ఎస్పై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సంఘటనలు అవాంఛనీయ సంఘటనలు జూదం కోడి పందాలు తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తానన్నారు.

## యోగా వలన సంతృప్తికరమైన ఆరోగ్యం



లక్కిరెడ్డిపల్లి, మే 21; ప్రభాతవార్త
ప్రతి ఒక్కరూ ఉదయం లేవగానే ఆరోగ్యపరంగా ఉండాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని మండల విద్యాశాఖ అధికారి చక్రా నాయక్ పేర్కొన్నారు బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో యోగా శిక్ష తరగతులు ప్రారంభించారు జూన్ 11న మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో జరగబోవు యోగ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలని ప్రతి ఒక్కరు ఉదయం యోగ కార్యక్రమాలు చేయాలన్నారు యోగ వల్ల ధ్యానంతో జ్ఞానం వస్తుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని ఈ యోగా కార్యకర్తలకు అందరూ హాజరు కావాలన్నారు జూన్ నెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పాల్గొంటారని అందరూ యోగ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు మండల ఇంజనీర్ సుబ్రహ్మణ్యం జెడ్పి బాలుర ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఐసిడేస్ సూపర్వైజర్లు దాద్బి ఏఎన్ఎంలు ఆశ, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు

## తిరంగా ర్యాలీకి హాజరుకానున్న మంత్రి

లక్కిరెడ్డిపల్లి, మే 21; ప్రభాతవార్త
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా గురువారం లక్కిరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీకి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారతదేశ త్రివిద సాయుధ దళాల,శౌర్యం,ధైర్యం త్యాగాలను గౌరవిస్తూ ఈ కార్యక్రమం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి బస్టాండ్ నందులి మూడు రోడ్ల కూడలి వంకు తిరంగా ర్యాలీ జరుగును,. కావున ఈ కార్యక్రమానికి కూటమి నాయకులతోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, ప్రజలు పాల్గొనాలని యనమల మదనమోహన్ తెలియజేశారు.

## దళితులపై దమనకాండ సీఎం, డిసీఎంలకు కనిపించలేదా

### కళ్లకు గంతలతో వీసీకే నేతలు నిరసనలు

మదనపల్లి మే 21 ప్రభాతవార్త
దళితులపై ఎదేచ్చగా కొనసాగుతున్న దమనకాండ పై సీఎం చంద్రబాబు, డి.సీఎం పవన్ కళ్యాణ్ లకు కనిపించడం లేదాఅంటూ విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులను ఖండిస్తూ బుధవారం బాస్ కార్యాలయంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసనలు వ్యక్తం చేశారు. డి.సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని మల్లాంలో నెల రోజులుగా దళితుల పట్ల సాంఘిక బహిష్కరణ కొనసాగుతున్నా, దీనిపై ఇప్పటికీ పవన్ కళ్యాణ్ స్పందించక పోవడం కుల వివక్షకు సంకేతం కాదా అని ప్రశ్నించారు. విశాఖపట్నం సమీపంలోని ఆక్సిజన్ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ఎత్తుకెళ్లిపోయారు. దీనిపై ఇప్పటికీ రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలోని కె. బిట్రగుంటలో అంబేద్కర్ జయంతి ఊరేగింపును ఆధిపత్య కులాల వాళ్లు అడ్డుకున్నారు. తిరుపతిలోని ఓ యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్న విద్యార్థి జేమ్స్ ను కిడ్నప్ చేసి తీసుకెళ్లి, తిరుపతిలోని ఒక లాడ్జిలో ఒకటిన్నర రోజు చిత్రహింసలు పెట్టి, మొహంపై మూత్రం పోశారు. ఇలాంటివి అనేకం జరుగుతున్నా, కూటమి ప్రభుత్వం ఒక్క సంఘటన మీద కూడా స్పందించక పోవడం దారుణమని అన్నారు.పిఠాపురం నియోజకవర్గంలోని మల్లాం దళితుల సాంఘిక బహిష్కరణ వెలుగులోకి తెచ్చిన సుబ్రహ్మణ్యం కూడా అనుమానాస్పదంగా మృతి చెందారని, వీటిపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన (బాస్) జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్ల బయన్న, వీసీకే పార్టీ నాయకులు పెద్దపాలెం రవిశంకర్, బురుజు రెడ్డిప్రసాద్, గంపల రమణ, వై. గంగాధర్, జి. బాబు, జి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహానికి మంగళసూత్రం దుస్తులు వితరణ

సిద్ధవటం మే 21 ప్రభాతవార్త



టీడీపీ యువ నాయకుడు మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో సిద్దవటం మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వేంకటాద్రి కావ్య వివాహం సందర్భంగా రాజంపేట టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి వధూవరులకు అవసరమైన మంగళసూత్రం దుస్తులు అందజేశారు వారిని నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగ ముని రెడ్డి పెంచలయ్య టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయానికి గంట, అఖండ దీపాలు వితరణ

ముద్దనూరు, మే 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోనీ అతి పురాతనమైన బొందలకుంట శ్రీ బసవేశ్వర శివాలయనికి బుధవారం నాడు బసవేశ్వర సాయి ట్రస్టు చైర్మన్ మునిరెడ్డి ఆధ్వర్యంలో ఒక గంట, రెండు అఖండ దీపాలు వితరణ చేసినట్లు ఆలయ అర్చకులు బొందలకుంట అనిల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

## అత్యాయత్నం కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

ముద్దనూరు, మే 21, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న దుద్యాల గ్రామంలో తాగునీటి మోటారు మరమ్మత్తుల విషయంలో బిజెపి మరియు వైసీపీకి చెందిన ఇరు వర్గాల వారు గొడవపడి దాడి చేసుకున్న ఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు వైయస్ఆర్ సీపీకి చెందిన బోరెడ్డి మదన్మోహన్ రెడ్డి, బోరెడ్డి లక్ష్మిరెడ్డి, బోరెడ్డి ప్రసాద్ రెడ్డి లను గురువారం నాడు ముద్దనూరు పట్టణంలోని జమ్మలమడుగు రింగ్ రోడ్డు శివాలయం సమీపంలో ముగ్గురుని అదుపులోకి తీసుకొని జమ్మలమడుగు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు సీఐ దస్తగిరి పేర్కొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సిద్ధవటం మే 21 ప్రభాతవార్త:
మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీన జరుగునని ఎంపీడీఓ ఫణి రాజకుమారి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్ధవటం మండల సర్వసభ్య సమావేశం 28వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపిడీఓ కార్యాలయ సభా భవనంలో, మండల అధ్యక్షురాలు జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం, ప్రజా పంపిణీ రెవెన్యూ విద్యుత్, పేదరిక నిర్మూలన, పొదుపు మరియు మహిళా సాధికారతపై సమీక్ష, విద్యాభివృద్ధిపై సమీక్ష, వ్యవసాయం, ఉద్యానవన శాఖ పంట నష్టం, అకాల వర్షాలు, మహిళా శిశు సంరక్షణ మరియు పౌష్టికాహారం, పశువైద్యం, గ్రామీణ సంరక్షణా కేంద్రం, వైద్య ఆరోగ్యం అంటు వ్యాధులపై సమీక్ష, తాగునీరు, పారిశుధ్యము, మండలాధ్యక్షులు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని కావున మండల సర్వసభ్య సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని అన్నీ శాఖలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయాలి

గాలివీడు, మే 21(ప్రభాతవార్త):



ఈ నెల 24వ తేదీన మండల కేంద్రానికి సమీపంలోని శ్రీనాథ్ కళ్యాణ మండపంలో జరుగు నియోజకవర్గా స్థాయి మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని శ్రీకాంత్‌రెడ్డి హౌస్‌లో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మహానాడు కార్యక్రమాన్ని ఈసారి గాలివీడు మండలంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలిరావాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక కార్యకర్తఉల చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఈ నెల 27 నుంచి కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభం కానున్నదని 29న జరిగే మహానాడు బహిరంగ సమావేశానికి భారీ ఎత్తున తరలివెళ్లాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లల సర్వే ప్రారంభం

గాలివీడు, మే 21(ప్రభాతవార్త):



దివ్యాంగుల పిల్లలను గుర్తించుటకు ప్రభుత్వం సర్వేను ప్రారంభించిందని మండల విద్యాధికారి-2 శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా సర్వేలో 14 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను గుర్తించుట, వారిని దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుట వారికి సంబంధించిన పథకాల గురించి పూర్తిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దివ్యాంగుల పిల్లల్లో భాష నైపుణ్యాలు పెంపొందించుటకు ఫిజియోథెరఫీ సేవలు అందించుట, ప్రభుత్వం ద్వారా దివ్యాంగుల పిల్లలకు ఉచిత ఉపకరణాలు అందించుట, పిల్లల పాఠశాల సంసిద్ధత అనేక విషయాలపై అవగాహన కల్పించి దివ్యాంగుల పిల్లలను భవిత కేంద్రం నందు చేర్చాలని తల్లిదండ్రులకు సర్వేలో సూచించారు. ఈ సర్వేలో ఐఈఆర్‌పీ వి.కలందర్ పాల్గొన్నారు.

## 17 క్వింటాళ్లు బియ్యం స్వాధీనం

దువ్వూరు,మే 21, ప్రభాతవార్త :
మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించి 17 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జున్ సయ్యద్ కాజాలు తెలిపారు. పెద్ద జొన్నవరం గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన శేఖర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు వీటి విలువ 79 వేల రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు.

## హనుమాన్ జయంతికి తరలిరండి.

చిట్వేలి, మే 21, ప్రభాతవార్త:
హనుమాన్ జయంతి సందర్భంగా రాపూరు రోడ్డు రాజుకుంట క్రాస్ వద్ద వెలసిఉన్న శ్రీ శ్రీ శ్రీ సంజీవరాయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు పెద్ద ఎత్తున నిర్వహించనున్న జయంతి వేడుకలకు మండల ప్రజలు, భక్తులు తరలి రావాలని ధర్మకర్త రామచంద్రస్వామి తెలిపారు. గురువారం ఉదయం ప్రాతకాలమందు సుప్రభాత సేవ, పంచామృత అభిషేకము, ఉదయం 10 గంటలకు డక్కిలి భజన బృందంచే హరే రామ హరే కృష్ణ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం, మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన వితరణ చేపట్టనున్నట్లు తెలియపరిచారు. అందరూ ఆహ్వానితులేనని విరివిగా పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని ధర్మకర్త రామచంద్రయ్య అన్నారు.

# కువైట్లో ఘనంగా మినీ మహానాడు


టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి.జనార్ధన్, సినీ హీరో నారా రోహిత్ తదితరులు


పాల్గొన్న తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, ప్రవాస ఆంధ్రులు

రాజంపేట అర్బన్, మే21 ప్రభాతవార్త

కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం మినీ మహానాడు, ఎన్టీ ఆర్ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మినీ మహానాడుకు కువైట్ లోని ప్రవాస ఆంధ్రులు పోటెత్తారు. కనుల పండుగగా ఈ కార్యక్రమం జరిగిం ది. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, ప్రముఖ సినీహీరో నారా రోహిత్ గారు,తెలుగుయువత అధికార ప్రతినిధి బందారు వంశీ కృష్ణ, ప్రముఖ నిర్మాత సంతోష్, ప్రముఖ సింగర్స్ (శ్రీనిహా, సుజాత, గల్ఫ్ ఎంపవర్ మెంట్ కోఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్ ,గల్ఫ్ కౌన్సిల్ సభ్యు లు వెంకట్ కోడూరు,గల్ఫ్ జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్ కంచనరెడ్డి శేఖర్, కువైట్ లో ఉన్న ఎన్డీఏ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మరియు కువైట్ ఎన్ఆర్ఐ జనసేన నాయకులు, కార్య కర్తలు, ఇతర సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టు ద్వారా ఎన్‌యూడి వాహనదారులకు న్యాయం చేస్తా

**అసైన్డ్ భూములలో వచ్చే దాకా పోరాడుతా**
**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా**
**ప్రజాదర్బార్‌లో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి**



పులివెందుల, మే 21, ప్రభాతవార్త:

ఎన్ యూ డి వాహనదారులకు నష్టం జరగ కుండా కోర్టుకి వెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని, ఎస్టీ లకు జీవనోపాధికోసం గత ప్రభుత్వంలో ఇవ్వడానికి సిద్ధం చేసిన అసైన్డ్ భూములు ఎస్టీలకు వచ్చే దాకా పోరాడుతా అని ,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎవరు అధైర్య పడకుండా ఉండాలని కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ అవినాష్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వారి సమ స్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులకు, నాయకుల బెదిరిం పులకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క కార్యకర్తకు అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఎప్పటికీ అందుబాటులో ఉండి మీకు తో డుగా ఉంటామన్నారు. వైకాపా ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ చేయడం కోసం ఎన్ యూడి వాహనాలు లోన్ ప్రైవేటుగా జరిగించిన కూటమి ప్రభు త్వం వాటిని రద్దు చేస్తోంది అని ఇంకా మాకు దాదాపు 20 కంతులు కట్టాల్సి ఉంది అని మేము ఎలా కట్టాలి అని ఎన్ యూడి వాహనదారు లు ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డికి తీసుకెళ్లగా ఇందుకు ఆయన స్పందిస్తూ కోర్టులో కేసు వేసి మీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్టీల జీవనోపాది కోసం గతంలో తొండూరు మండలం యాదవ కుంట గ్రామం వద్ద అసైన్డ్ భూములు ఇస్తే గ్రామస్థులు నిరాకరించడంతో ఎస్టీ లబ్ధిదారులు వైసీపీ ప్రభుత్వంలో ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా అపుడు ఎంపీ చొరవతో పట్టణంలోని ఎర్రగుడి పాలెం గ్రామంలో ఒకొక్కరికి ఒక ఎకరా ఇవ్వడానికి 60 మందికి భూమిని కేటాయిం చారు. అయితే పట్టాలులబ్ధిదారులకు అంద చేసే సమయంలో ప్రభుత్వం మా రింది. ఈ ప్రభుత్వం వచ్చాక మాకు కేటాయించిన భూముల వద్దకు వెళ్తా ఉంటే మీకు ఇచ్చినట్టు పట్టాలు చూపించండి అని మమ్మల్ని రానివ్వలేదు అని ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ తో మాట్లాడి న్యాయం జరిగేలా చేస్తానని వా రికి హామీ ఇచ్చారు. ఇలా కార్యకర్తలు ఎంపీ కి విన్నవించుకోగా వాటిని ఓపిక తో విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్ హాఫీజ్, హల్ గంగాధర్ రెడ్డి, పార్నపల్లి కిషోర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కౌట్స్అండ్‌గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభివృద్ధికి సహకరించండి

మదనపల్లి మే 21 ప్రభాతవార్త

హార్సిలీ హిల్స్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణా కేంద్రం అభి వృద్ధికి సహకారం అందించాలని స్కౌట్ అధికారులు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌కు విన్నవించారు. బుధవారం ఉదయం మదనపల్లి నందు సబ్ కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడి తాటి నరసింహారెడ్డి, స్కౌట్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 మే 23న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ భీమసేన్ సాచార్ హార్సిలీ హిల్స్ నం దు ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. అప్పటినుండి 8 జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొం దడం జరుగుతోందని వారు తెలిపారు. శిక్షణ కేంద్రం నందు ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణం చేపట్ట వలసిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు మం జూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్కౌట్ భవనానికి నీటి సరఫరాను పునరుద్ధ రించాలని కోరారు. స్కౌట్ తో క్రమశిక్షణ పెంపొందుతుందని, బాలబటులు ప్ర పంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు తమ వంతు కృషికి తోడ్పాటు అందిం చాలని వారు విన్నవించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్ లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థలానికి సంబం


సబ్ కలెక్టర్‌ను కలిసిన దృశ్యం

ధించిన వివరాలు తెప్పించుకుని దాని అభివృద్ధి కోసం తప్పక తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ మహమ్మద్ ఖాన్, బేసిక్ స్కౌట్ మాస్టర్స్ చంద్రశేఖర్ రెడ్డి, అన్వర్ బాషా, లక్ష్మీపతి, కబ్ మాస్టర్స్ భూపతి, గంగాధర్ తదితరులు పాల్గొ న్నారు.

# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు





బద్వేల్ అర్బన్ మే 21 ప్రభాతవార్త :

హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం సిద్ధవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదావరి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు వీరేశ చార్యులు, మరియు మురళి స్వామి, వెంకటేశ్వర స్వామి, ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు, అనంతరం కనుల పండగగా వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు, స్వామివారి అభిషేకం కార్యక్రమంలో పలువురు భక్తాజలందరూ విరి విరిగా పాల్గొని స్వామివారి అభిషేకాన్ని తిలకించారు, అనంతరం హనుమజ్జయంతి స్వామివారికి అభిషేకం చేయడం వల్ల కలిగే విశిష్టతను ఆలయ పూజారి పలువురు భక్తులకు విరి విరిగా తెలియచేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ గొడిసిపాటి అంకయ్య, తాతన బోయిన వెంకటసుబ్బయ్య తో పాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ జొన్నలగడ్డ సుధాకర్ వల్లంకొండు రాఘవేంద్ర, అనిత్, సత్తారు జగదీష్, బండారు సురేష్ బాబు పత్తి హరీష్ వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు రామసుబ్బయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు

# జోనల్ మాస్టర్ ప్లాన్ కొరకు పటిష్టమైన నివేదికలు రూపొందించాలి

రాయచోటి , మే 21 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పరిధిలోకి వచ్చే శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ అభయా రణ్యం, శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్ ప్రాంతాల ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించి రూపొందించనున్న జోనల్ మాస్టర్ ప్లాన్ కొరకు వారంలోగా ప టిష్టమైన నివేదికలను రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చా మకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలె క్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సబ్ డీఎఫ్ఓ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోకి వచ్చే శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ అభయారణ్యం, శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్ ప్రాంతాల ఎకో సెన్సిటివ్ జోన్‌కు సంబంధించి రూపొందిం చాల్సిన జోనల్ మాస్టర్ ప్లాన్ అంశంపై కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధి కారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, చిట్వేలు మండలాల పరిధిలో 185.42 చదరపు కిలోమీటర్ల మేర పెనుశిల లక్ష్మి నరసింహ అభయా రణ్యం, అలాగే ఓబులవారిపల్లి, కోడూరు, చిట్వేలు మండలాల పరిధిలో 87.02 చదరపు కిలోమీటర్ల మేర వెంకటేశ్వర నేషనల్ పార్క్ విస్తరించి ఉం దన్నారు. పర్యావరణహిత సున్నితమైన ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందన్నారు. ఇందులో భాగంగా గుర్తించిన ఎకో సెన్సిటివ్ జోన్ ప్రాంతాలలో నిషేధించవలసిన, ప్రమోట్ మరియు రెగ్యులేట్ చేయాల్సిన అంశాలలో జోనల్ మాస్టర్ ప్లాన్ నందు పొందుపరచడానికి వా రంలోగా ఆయా శాఖలు తప్పనిసరిగా నివేదికలు సమర్పించాలన్నారు. ఇందు కు సుప్రీంకోర్టు మరియు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టి లో ఉంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో సబ్ డీఎఫ్ఓ సుబ్బ



రాజు మాట్లాడుతూ ఆయా శాఖలు సమర్పించే నివేదికలన్నింటిని క్రోడీకరిం చి జిల్లా పరిధిలోకి వచ్చే ఈ రెండు ప్రాంతాల్లో వన్యప్రాణుల చట్టబద్ధత యొక్క ఎకో సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ ను నెలలోపు పటిష్టంగా పూర్తి చేసే వి ధంగా కృషి చేయాలని మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులను కోరారు. అంతకుముందుగా ఈ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్న సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ సంస్థ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కే జయచంద్ర జోనల్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సంబంధించి ఆయా శాఖ లు దృష్టి సారించాల్సిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవ గాహన కల్పించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భోజన ఏర్పాట్లను పరిశీలన



రామపురం మే 22 ప్రభాతవార్త

మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు 27,28,29, న మహానాడుకు వచ్చే నాయకులకు అభిమానులకు, కార్యకర్తలకు దాదాపు లక్ష మందికి భోజన వసతి ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో స్థలాన్ని శుభ్రం చేసి వాహనాల పా ర్కింగ్‌కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ రెడ్డి మైనారిటీ నాయకులు ఆజం టిడిపి నాయకులు అన్నయ్య సహదేవరెడ్డి కదిరప్ప నాయుడు జాఫర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమంలో పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు కీలక బాధ్యతలు



పీలేరు మే 21 ప్రభాతవార్త :

కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు కీలక బాధ్యతలు అప్పగించారు. చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురంలో ఈనెల 27, 28, 29 మూడు రోజులపాటు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం 19 కమిటీలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శ్రీకారం చుట్టింది. జన సమీ కరణ కమిటీలో 19 మంది సభ్యులు ఉండగా, అందులో భాగంగా పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ను జన సమీకరణ కమిటీలో నియమించి బలమైన బాధ్యతనిచ్చి నియమించడం జరిగింది. ఎ మ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యొక్క గొప్ప సాంప్రదాయంలో భాగమైన మహానాడు జన సమీకరణ కమిటీలో చోటు దక్కడం ఆనందం అని వ్యక్తం చేశారు. మహానాడు కార్యక్రమం విజ యం సాధించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల స హకారంతో తన వంతు కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, మంత్రి నారాలోకేష్, అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి

**ఎమ్మెల్యే షాజహాన్ భాష**



మదనపల్లి మే 21 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పండగ మహానాడు వేడుకలకు స న్నాహక మినీ మహానాడు వేడుకలను గురు వారం మదనపల్లి పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్ష న్ హాల్ నందు వైభవంగా నిర్వహిస్తున్న నేప థ్యంలో మదనపల్లి నియోజకవర్గంలోని తెలు గుదేశం కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలు, అభిమానులు నందమూరి నారా అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిమినీ మహానాడు వేడుకలను విజయ వంతం చేయాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష ఓ ప్రకటనలో కోరా రు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అతి పెద్దగా నిర్వహించుకునే పండుగ కడ పలో నిర్వహిస్తున్న నేపథ్యంలో అది విజయవంతం చేసేందుకు మదనపల్లి ని యోజకవర్గంలో నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమా నులు తరలి వెళ్లేందుకు నేడు జరిగే మినీ మహానాడు వేడుకలలో చర్చించుకో వడానికి ప్రతి ఒక్కరు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజవ ర్గంలోని అర్బన్ తో పాటు రూరల్ మండలం నిమ్మనపల్లి రామసముద్రం మం డలాలుకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు మినీ మహానాడుకు తరలిరా వాలని కోరారు.

## యూపీఎస్సీలో గాలివీడు వాసి సత్తా

**- ఐఎఫ్ఎస్‌లో అంబటి బాలాజీకి 65వ ర్యాంకు**



గాలివీడు, మే 21(ప్రభాతవార్త):

మండలంలోని బోరెడ్డిగారిపల్లెకు చెందిన అంబటి బాలాజీ అత్యంత ప్రతిభ కనపరిచి యూపీఎస్సీలో 65వ ర్యాంకు సాధించారు. కేం ద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వ హించిన ప్రతిష్టాత్మక ఇండియన్ ఫారెస్ట్ సర్వీ సెస్ (ఐఎఫ్ఎస్) - 2024 తుది ఫలితాలలో రెండు తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు సత్తాచాటా రు. దేశవ్యాప్తంగా మొత్తం 143 మంది ఈ స ర్వీసులకు ఎంపిక కాగా, వారిలో పది మందికి పైగా తెలుగు తేజాలు ఉం డటం విశేషం. అందులో అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం బోరెడ్డిగా రిపల్లెకు చెందిన అంబటి బాలాజీ జాతీయ స్థాయిలో 65వ ర్యాంకు సాధించి, తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తమ ర్యాంకర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా బా లాజీ మాట్లాడుతూ కుటుంబసభ్యుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైందని అ న్నారు. 2023 సివిల్స్ తరహాలో సెంట్రల్ గవర్నమెంట్లో ఈపీఎఫ్‌లో ఎన్ ఫోర్స్ మెంట్‌లో జాయిన్ అయ్యానని ఇప్పుడు సివిల్స్ ఐఎఫ్ఎస్‌లో సెలెక్ట్ అ య్యానని తెలియజేశారు. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌కు ఎంపికవ్వడం ఆత్మవి శ్వాసాన్ని పెంచిందని, ఐఏఎస్ సాధించాలన్నదే తన అంతిమ లక్ష్యమని, దానిని నెరవేర్చుకుంటానని ఆయన పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

వేంపల్లి: మే 21 (ప్రభాత వార్త)):

కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు,మాజీ భారత ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు అని రా జ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి, పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి కీర్తించారు. బుధవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి 1991 వరకు 6 సంవత్సరాల పాటు ఏఐసీసీ అధ్యక్షులుగా,1984 నుంచి 1989 వరకు 5 ఏళ్ల పాటు భారత ప్రధానిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇ టు దేశానికి రాజీవ్ ఎనలేని సేవ చేశారన్నారు. జాతి నిర్మాణం లో యువ తకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ట వయో పరి మితిని 21 ఏండ్ల నుంచి 28 ఏండ్లకు తగ్గించిన యువత పక్షపాతి రాజీవ్ అన్నారు.స్థానిక సంస్థల లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారిత కు కృషి చేసిన మహిళా పక్షపాతి అన్నారు.73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పిం చి పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన దార్శ నికుడు రాజీవ్ అని తులసి రెడ్డి కీర్తించారు. 1991 మే 21 న తమి ళనాడు లోని శ్రీ పెరంబదూర్ వద్ద ఎల్‌టిటిఈ ఉగ్రవాదుల దురాగతానికి రాజీవ్ గాంధీ బలై పోయారని, అందుకే మే 21 ని ఉగ్రవాద వ్యతిరేక ది నంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వెంకటేష్,మహబూబ్ బాషా, రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్,బద్రి, వేమయ్య,వేమా రాజా, మదార్,రవి, సాయి, చందూ తదితరులు పాల్గొన్నారు.



## మతం మారిన ఎస్సీ, ఎస్టీలు అట్రాసిటీ చట్టం ద్వారా రక్షణ పొందలేరు

(ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, మే 21 ప్రభాతవార్త :

షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ప్రస్తుత ఎస్సీ, ఎస్టీ హోదా కలిగి వుండి క్రైస్తవ మతం స్వీకరించినట్లయితే తక్షణమే వారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రక్షణ హోదాను కోల్పోతారని ఆంధ్ర ప్రదేశ్ అత్యున్నత న్యా యస్థానం ఈ తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం నుంచి వారు రక్షణ కూడా పొందలేరని సుస్పష్టం చేసింది. ఓ చర్చి ఫాదర్ ఇచ్చిన పి ర్యాదు ఆధారంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుపట్టింది. చట్టాన్ని దుర్వి నియోగం చేసి తప్పుడు పిర్యాదు ఇచ్చారని ఆక్షేపిస్తూ పోలీసులు ఛార్జి షీటు వేయకుండా ఉండాల్సిందని ధర్మాసనం అభిప్రాయపడింది. వివరాలలోకి వెళి తే ఓ వ్యక్తి తనను కులం పేరుతో దూషించారంటూ గుంటూరు జిల్లా పిట్టలవా నిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన ఓ ఫాదర్ 2021 లో చెం దోలు పోలీసు స్టేషన్‌లో అదే గ్రామానికి చెందిన ఓ ఉన్నత కులానికి చెందిన వ్యక్తి, మరో ఐదుగురు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇం డియన్ పీనల్ కోర్ట్ సెక్షన్‌ల క్రింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ, ఎస్టీ కోర్టులో పెండింగ్‌లో ఉండగా ఈ క్రమంలో కేసును కొట్టివేయాలంటూ నిందితులు 2022 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టులో దాఖలు చేశారు. తమ పై పిర్యాదు చేసిన ఫాదర్ క్రైస్తవ మతం స్వీకరించి పదేళ్ళుగా చర్చి ఫాదర్‌గా కొనసాగుతున్నారని పేర్కొంటూ క్రైస్తవం లోకి మారిన వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదనే విషయాన్ని ధర్మాసనం ముందుకు తీసుకెళ్ళగా రాజ్యాంగం (షెడ్యూల్డ్ కులాలు) ఆర్డర్ 1950 ప్రకారం హిందూ మతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించిన వారు ఎస్సీ హో దాను కోల్పోతారని, కుల వ్యవస్థను క్రైస్తవం గుర్తించదని, ఆ మతాన్ని స్వీకరిం చిన వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం క్రింద రక్షణ ఉండబోదని సుప్రీం కోర్టు తీర్పులు ఇచ్చిందని, ఈ విషయాలను పరిగణన లోనికి తీసుకుని తమ కేసును కూడా కొట్టివేయాల్సిందిగా పిటీషనర్ ధర్మాసనాన్ని అభ్యర్థించగా పిటీషనరు వాద నలతో ఏకీభవించిన జస్టిస్ ఎన్.హరినాథ్ ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులు క్రైస్తవంలోకి మతం మారిన రోజే ఎస్సీ, ఎస్టీ హోదాను కోల్పోతారని, అట్రాసిటీ చట్టం క్రింద ఏ విధంగాను రక్షణ పొందలేరని, నిం దితులపై ఐపిసి క్రింద నమోదు చేసిన వివిధ సెక్షన్లు చెల్లుబాటు కానేరవని పేర్కొంటూ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. (అక్కల రామిరెడ్డి ఎదిరి స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, క్రిమినల్ పిటీషన్ నెం.7114/2022)

## తాగునీటి సమస్య పరిష్కారం చేయండి

సిద్ధవటం మే 21 ప్రభాతవార్త

మండలంలోని చలమారెడ్డి కొట్టాలు గ్రామంలో గత ఐదు రోజుల నుండి త్రాగునీటి సమస్యతో గ్రామంలోని ఎస్సీ కాలనీ బీసీ కాలనీ వాసులు జ్యోతి, పి కొత్తపల్లి, వెంకటాయపల్లె గ్రామాలకు ఆటోలో వెళ్లి త్రాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడడంతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు ఆ ప్రాంత మహిళలు బుధవారం మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడి పక్క గ్రా మాలకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామనిగ్రామంలో విద్యుత్ కూడా అం తరాయంగా ఉందని రాత్రి వేళల్లో కంటి నిండా నిద్ర లేకుండా పోతుందని త్రాగునీరు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు త్రాగునీటి సమస్యపై పంచాయతీ సెక్రెటరీ విజయ్ వివరణ కోరగా ఈదురు గాలులు వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సమస్య ఏర్పడడంతో గ్రామంలో గత ఐదు రోజులుగా త్రాగునీరు సమస్య ఏర్పడిందని విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాల నిర్మాణ పనులు చేపడుతున్నారని గురు వారానికి త్రాగునీరు అందించి విద్యుత్ సమస్య పరిష్కారం చేస్తామన్నారు.












